క్లుప్తంగా

సీఎస్ఐ చర్చిలో సంబరాలు


చర్చిలో కేక్ కట్ చేస్తున్న సంఘం సభ్యులు

నాగారం : కరీంనగర్ సీఎస్ఐ చర్చి అధ్యక్ష పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ రూబెన్ మార్క్ క్రైస్తవ పీఠాధిపతుల కేంద్రం సీనాడ్‌కు జరిగిన ఎన్నికల్లో మోడరేటర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సెయింట్ లూకా సీఎస్ఐ చర్చిలో సీఎస్ఐ చర్చి ఫణిగిరి గ్రూప్ సెక్రటరీ కడారి సోమయ్య ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం కాపరి బి.జయరాజు, సంఘ సభ్యులు జాజుల వీరయ్య, ఎలుక సైదులు, పేరం రాంబాబు, జాజుల మణికుమార్, జాజుల శ్రవణ్‌కుమార్, ఎలుక కృపాకర్, ఎలుక శ్రీధర్, ఎలుక నాని, ఎలుక శ్యామ్, ఎలుక మనోజ, కడారు సుజాత, జాజుల మరియమ్మ, బరాని సృజన, ఎలుక రోజా, జాజుల కవిత, రేష్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నాగారం : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయనతో పాటు నియోజకవర్గం సాంస్కృతిక సేన అధ్యక్షుడు వంగూరి నరేష్, ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరశురాం, అంజనేయిలు ఉన్నారు.

వైభవంగా కుంకుమార్చన


కుంకుమార్చన చేస్తున్న మహిళలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో శ్రావణమాసం వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన అల్లి మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందడి పూర్ణచంద్రారెడ్డి, కుక్కడపు సైదులు, బి.ప్రవీణ్, ఎస్.వెంకటాద్రి, కె.ఉదయ్, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సైదులు, వీరారెడ్డి, సాయిలు, రంజిత్, సైదులు, వీరేష్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీని విజయవంతం చేయాలి


రేషన్ డీలర్లతో సమావేశమైన తహసీల్దార్

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగే రేషన్‌కార్డుల పంపిణీని విజయవంతం చేయాలని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ కోరారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలానికి కొత్తగా 415 రేషన్‌కార్డులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ కార్డులను ఎమ్మెల్యే సామేల్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌర హోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, బెలిదె లక్ష్మయ్య, అర్చకులు భీంపాండే పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న భక్తులు

పారిశుద్ధ్య సిబ్బందిని పట్టించుకోరూ..

- రక్షణ కిట్లు అందజేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- జీపీ కార్మికులకు పొంచి ఉన్న అనారోగ్యం ముప్పు


నాగులపాటి అన్నారంలో మురుగు కాల్వ వద్ద పనులు చేస్తున్న జీపీ కార్మికులు

పెన్‌పహాడ్ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిది. రోడ్లు, వీధుల్లో పేరుకుపోయిన దుర్గంధాన్ని తొలగించి ప్రజలకు సచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తారు. అయితే వారికి విధుల్లో ఉపయోగించే రక్షణ కిట్లు అందడం లేదు. గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కరువైంది. కనీస రక్షణ కిట్లు లేకుండా వారితో పనులు చేయిస్తున్నారు. అసలే వానాకాలం కావడంతో వ్యర్థాలను తొలగించడంలో వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఇటువంటి పరిస్థితుల్లో గ్లౌజులు, మాస్కులు, సబ్బులు వంటి కనీస రక్షణ కవచాలను వారికి ఇవ్వకుంటే అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. మోకాళ్ల లోతు బురదలో దిగి దుర్గంధం వ్యాపిస్తున్నప్పటికీ పనులు చేయాల్సిన పరిస్థితి వారిది. బురదలో దిగినప్పుడు తేళ్లు, జెర్రులు, పాములు కరిచే ప్రమాదం ఉంది. డ్రైయినేజీలో మురుగు తొలగించే సందర్భంలో మాస్కులు లేకపోవడంతో దుర్వాసనతో కార్మికులకు ఊరిపితిత్తుల సంబంధిత సమస్యలు వచ్చే ఆస్కారం ఉంది. ఇప్పటికైనా రక్షణ కిట్లను అందజేయాలని పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రక్షణ కిట్లు అందజేయాలి



గ్రామాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందజేయాలి. కార్మికులు కిట్లు లేకపోవడంతో అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కిట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి.

- ధనియాకుల శ్రీనివాస్, జీపీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు

చర్యలు తీసుకుంటాం



పంచాయతీ కార్యదర్శులు తమ జీపీల పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు కోసం రక్షణ సామగ్రి సమకూర్చేలా చర్యలు తీసుకుంటాం. అయితే పంచాయతీల్లో నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్నాం. నిధులు రాగానే రక్షణ కిట్లు అందిస్తాం.

- జానయ్య, ఎంపీడీఓ

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల వేణారెడ్డి, పాల్గొన్న నాయకులు

సూర్యాపేట: గ్రామీణ కబడ్డీ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు ప్రోత్సహించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని జనగామ క్రాస్ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కబడ్డీ క్రీడాకారుల భవిష్యత్ కార్యాచరణ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కబడ్డీలో రాణించి ఎంతోమంది క్రీడాకారులు ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. ప్రస్తుతం కనుమరుగవుతున్న కబడ్డీ క్రీడను, క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులంతా వెలికి తీసి ఉన్నత స్థాయిలో ఉంచాలని అన్నారు. కబడ్డీ అసోసియేషన్‌లో నెలకొన్న సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. అందుకు తాను పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులు మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు రామచందర్ గౌడ్, రామసాని రమేష్ నాయుడు, గాజుల యాదగిరి, వెంకట రమణాచారి, గుడిపాటి సైదులు, లాల్ మాజార్, రవీందర్ రెడ్డి, నాగిరెడ్డి, ఇమామ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకుడికి నివాళి


మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

తిరుమలగిరి : సీపీఎం సీనియర్ నాయకుడు బిక్కి పుల్లయ్య ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్లలో నిర్వహించిన పుల్లయ్య ప్రథమ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు భీంరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లు వెంకటనర్సింహారెడ్డి, తొట్ల మల్సూర్ అనుచరుడిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన వ్యక్తి పుల్లయ్య అని తెలిపారు. పార్టీ వ్యతిరేకులు ఎన్నోసార్లు దాడి చేసినప్పటికీ.. వెనకడుగు వేయకుండా నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాక సీపీఎం అడుగుజాడల్లో నడిచిన కమ్యూనిస్టు నాయకుడు ఆయన అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, గునగంటి మోహన్, బొజ్జ శ్రీను, బత్తుల తిరుమలేష్, తొట్ల అచ్చయ్య, కూసు సైదులు పాల్గొన్నారు.

ఆగస్టు 10న ముత్యాలమ్మ బోనాల పండుగ


పట్టణంలోని ఊర ముత్యాలమ్మ ఆలయం వద్ద మాట్లాడుతున్న దేవాలయ కమిటీ సభ్యులు

సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలోని శ్రీకృష్ణ టాకీస్ సమీపంలో గల ఊర ముత్యాలమ్మ ఆలయంలో ఆగస్టు 10న బోనాల పండుగ నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ బాధ్యులు పాల్గొని మాట్లాడారు. పెద్దలంతా చర్చించి బోనాల పండుగ తేదీని నిర్ణయించినట్లు తెలిపారు. వేడుక నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

బీజేపీతో చీకటి ఒప్పందం

సూర్యాపేట : కల్వకుంట్ల కుటుంబం అవినీతి నుంచి బయటపడేందుకు బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకుంటుందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు బోయలపల్లి రేఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా కేటీఆర్ బీజేపీతో చీకటి ఒప్పందాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ స్పష్టం చేశారని తెలిపారు. ప్రజల కోసం బీజేపీతో ధైర్యంగా పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు ఇప్పుడు స్పష్టంగా అర్థం అయిందని పేర్కొన్నారు.

కోతుల దాడిలో గాయాలు

పెన్‌పహాడ్ : కోతులు దాడి చేసి మహిళను గాయపర్చిన సంఘటన మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లపు వెంకటమ్మ ఇంట్లో పనులు చేసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా కోతులు దాడి చేసి గాయపర్చాయి. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

తిరుమలగిరి : నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన పెద్దింటి మల్లయ్య ఆదివారం రోజూ మాదిరిగానే తన పాడి గేదెను మేతకోసం తన వ్యవసాయ పొలం వద్దకు తీసుకెళ్లాడు. అయితే గేదెకు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్ తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని బాధితులు, గ్రామస్తులు తెలిపారు.

రణభేరి సభను జయప్రదం చేయాలి


తుంగతుర్తిలో ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆర్యవైశ్యులు

తుంగతుర్తి : హైదరాబాద్‌లో ఆగస్టు 3న జరిగే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని ఆదివారం ఆ సంఘం మండల అధ్యక్షుడు ఈగ నాగన్న ఆధ్వర్యంలో సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని, ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బండారు దయాకర్, ఓరుగంటి శ్రీనివాస్, తల్లాడ కేదారి, ఈగ లక్ష్మయ్య, గోపారపు సత్యనారాయణ, మాశెట్టి వెంకన్న, ఓరుగంటి అశోక్, ఇరుకుల రాజేంద్రప్రసాద్, ఓరుగంటి సుభాష్, తల్లాడ శ్రీను, తల్లాడ నారాయణ, బుద్ధ వీరన్న, బండారు నాగన్న, కాసం రాములు, ఈగ సత్తయ్య, తల్లాడ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


చెక్కు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం : ఫణిగిరిలో బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చేను శివకు రూ.60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. కల్లెట్లపల్లి మనోజ్‌కు రూ.24,000 చెక్కు మంజూరైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బాధితులకు ఆ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, రావుల సత్తయ్య, ముదిరెడ్డి శేఖర్‌రెడ్డి, విశాఖ వెంకట్‌రెడ్డి, బత్తుల కర్ణాకర్, కల్లెట్లపల్లి రమేష్, వల్లాల రామయ్య, జంపాల రవి, యాట భాస్కర్, మందుల వెంకన్న, కన్నెబోయిన మహేష్, చుక్క మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి


ర్యాలీలో పాల్గొన్న నాయకులు


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కిషన్‌రావు, నాయకులు

- ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు

అర్వపల్లి: ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్, తెలంగాణ ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఛత్రపతి శివాజీ అన్ని మతాలను సమానంగా గౌరవించి మత సామరస్యానికి కృషి చేశారని కొనియాడారు. విగ్రహం ఏర్పాటు చేసిన చిన్నూరి వెంకటేశ్వర్లు-మాధవి దంపతులను సన్మానించారు. చిన్నూరి సోమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంఘం నాయకులు భాషప్రోలు లక్ష్మయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చాటి ప్రవీణ్‌కుమార్, కొడగాని ధర్మాజి, బాస్పోలు శ్రీనివాస్, చలపతిరావు, శ్రీనివాస్, శంకర్‌రావు, ప్రకాష్, శ్రీనివాస్, అంబయ్య, శివాజీ, సత్యాజి, హరీష్, బన్వరి ఉపేందర్, బాస్పోలు నాగయ్య, ఉపేందర్, చిన్నూరు మధు, గుండె శ్రీను, నర్సింహారావు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో..



కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాల గోడలకు వేసిన చిత్రాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలకు పాఠశాల ఉపాధ్యాయులు, దాతలు, పూర్వ విద్యార్థుల సహకారంతో చిత్రాలు వేస్తున్నారు. మూడు రోజులుగా పాఠశాల భవనం గోడలపై వివిధ రకాల చిత్రాలు, అంకెలు, తెలుగు, ఇంగ్లిష్ పదాలు రాయిస్తున్నారు. దీంతో పాఠశాల భవనం, గదులు పిల్లలను ఆకట్టుకునేలా మారాయి.

ధ్యానంతో ప్రశాంతత

అర్వపల్లి : ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సూర్యాపేట హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సెంటర్ ఇన్‌చార్జ్ ఎం. వెంకటరంగారావు చెప్పారు. ఆదివారం అర్వపల్లిలోని ధ్యాన శిక్షణ కేంద్రంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఉచిత యోగా ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరంగారావు మాట్లాడుతూ ఉచిత శిక్షణకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ధ్యానంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షకుడు వెంకటయ్య, అభ్యాసకులు వనం రమేష్, మేకల సత్యనారాయణ, డాక్టర్ వీరయ్య, సతీష్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నాయకుడి మృతికి సంతాపం


సయ్యద్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపీఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ సయ్యద్ గుండెపోటుతో ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. సయ్యద్ మృతి ఉపాధ్యాయ ఉద్యమానికి, విద్యారంగానికి, సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ రాములు, జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, యాకయ్య, అరుణభారతి, వెంకటయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో ప్రతిభ

కోదాడ : హైదరాబాద్‌లో తెలంగాణ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో వివిధ కేటగిరీలలో నిర్వహించిన చెస్ పోటీల్లో కోదాడలోని తేజ విద్యాలయానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల నిర్వాహకులు తెలిపారు. అండర్– 13 విభాగంలో యోగిత, అండర్ –11 విభాగంలో అద్వైతలు ద్వితీయ స్థానంలో నిలిచారని తెలిపారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు రవి

తుంగతుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ మండల నాయకుడు కాప రవికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు నివాసంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అధిక స్థానాల్లో విజయం సాధించేలా కార్యకర్తలు సైనికుడిలా పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకూ వెళ్లి వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మహేందర్, నరేష్, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ


విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి

పెన్‌పహాడ్ : పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్న సీతారాంరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు ఆదివారం నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మల్లిక, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పరెడ్డి సీతారాంరెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మాది నగేష్, రణపంగ సైదులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రుల వితరణ అభినందనీయం


పాఠశాలకు ర్యాక్స్ అందజేస్తున్న దాతలు

సూర్యాపేట : పాఠశాల అభివృద్ధికి ప్రవాసాంధ్రుల వితరణ అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మిర్యాల సుధాకర్ తెలిపారు. సూర్యాపేటకు చెందిన ప్రవాసాంధ్రులు దేవిశెట్టి శ్రీకాంత్, స్వప్న దంపతులు శ్రీ సరస్వతి పాఠశాల యాజమాన్యం ఉపాధ్యక్షుడు గుండా రమేష్, పర్వతం శ్రీధర్ కోరిక మేరకు సుమారు రూ.10 వేల విలువ చేసే ఇనుప ర్యాక్స్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండా లక్ష్మయ్య, సీనియర్ సభ్యులు పెండెం చంద్రశేఖర్, పటేల్ నరసింహారెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

తిరుమలగిరి : పెండింగ్‌లో ఉన్న రూ.7200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ కోరారు. ఆదివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడం, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. ఈ సమావేశంలో సిద్ధు, అఖిలేష్, రాజ్‌కుమార్, చరణ్, మణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిస కావొద్దు

మునగాల : యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కోరారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఖాళీగా తిరగడం మూలంగా వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని, అటువంటి సమయంలో బాధ్యతలను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు, ఆన్‌లైన్ గేమింగ్‌లకు అలవాటు పడితే కుటుంబాలు వీధిన పడతాయని హెచ్చరించారు.

బురద రోడ్డుపై నాట్లు వేసి నిరసన


తిరుమలగిరిలో సుందరయ్య కాలనీ దారిలో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారుతుండటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆదివారం కాలనీవాసులు రోడ్డు పైనే నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రవీణ్, ఎర్ర గణేష్, వాసం రవి, శ్రీకాంత్, రాజు, నరేష్, వెంకటేష్, సత్తార్, విజయ్, ధనమ్మ, వెంకటమ్మ, మల్లమ్మ, యాదమ్మ, సుజాత పాల్గొన్నారు.